# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





### వాళ్లు అచ్చేది లేదు.. సచ్చేది లేదు

నాకు ఎకరం పొలం ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు లేక సాగు చేయడం బంద్ చేసిన. నర్మాల కాల్వలో నీరు వస్తేనే ఎవుసం చేసేటోళ్లం. నర్మాల కాల్వ ద్వారా నీరు విడుదల చేసిన చివరి పొలం వరకు వచ్చేది కాదు. నాడు వేసిన పొలాలు చాలా సార్లు నీరు అందక ఎండియేటేవి. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం గోసపడ్డాం. ఇప్పుడు మంత్రి కేటీఆర్ చొరవతో మానేరులో పుష్కలంగా నీళ్లున్నయి. పంటలు మంచిగా పండుతున్నయి. మళ్ల ఆ కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటు చాలంటున్రు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్రు. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు కానీ, రైతులను ఆగం చేస్తున్నది. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. వాళ్ల మాటలు ఎవ్వరూ నమ్మరు. ఆ కాంగ్రెసోళ్లు.. వచ్చేది లేదు. సచ్చేది లేదు. మళ్లా కేసీఆర్ సారు వస్తడు.

**- దొరగొళ్ల బాలయ్య యాదవ్, రైతు (ముస్తాబాద్)**

### మూడు గంటలిత్తే ఎవుసం ఎట్ల నడత్తది?



నా పేరు పోచంపల్లి రంగయ్య. మాది అంకిరెడ్డిపల్లె. నాకు మూడున్నర ఎకరాల భూమి ఉన్నది. మాది మెట్ట ప్రాంతం.. నాడు బోర్ల మీద ఆధారపడే ఎవుసం చేసినం. వరి పండించుకున్నం. వానకాలం పంటలే ఆధారం ఉండే. బోర్లు వేస్తే పడకపోయేది. బోర్లు పడితే నీళ్లు ఉంటనే రెండో పంట వేసోటోళ్లం. తెలంగాణ వచ్చినంక మా తిప్పలు తప్పినయి. సీఎం కేసీఆర్ సారు మా ఊరి చెరువులను బాగు చేపించిండు. ప్రతి ఏడాది మానేరువాగు పారుతంది. బోర్లలో పుష్కలంగా నీళ్లుంటున్నయి. 24గంటల కరెంట్‌తో భేపికర్‌గా రెండు పంటలు వేస్తున్నం. కరెంట్ బాధనే లేదు. కాంగ్రెసోళ్లు ఇప్పుడొచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొమంటున్నరు. ఆ అవసరం మాకు లేదు. మోటర్లు ఎవుడు కొనత్తడు? ఆ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా? పైపులు పగిలిపోవా? ఎవుసం ఎట్ల నడత్తది? ఇంక మూడు గంటల కరెంటు ఇత్తమంటున్నరు? ఎలక్షన్ల ముంగట రైతులను ఆగంచేస్తున్రు. నాడు ఉన్నప్పుడు యాదిరాలే.. ఆరు గంటలు ఇస్తమని. మూడు గంటలన్న సక్కగ ఇయ్యలె. మళ్ల వత్తే కూడా గట్లనే చెస్తమనుకుంటున్రేమో.. రైతులు నమ్మరు. మేమంతా కేసీఆర్ సారు వెంట ఉంటం. మళ్ల ఆయననే గెలిపించుకుంటం.

**- పోచంపల్లి రంగయ్య, అంకిరెడ్డిపల్లె (సిరిసిల్ల రూరల్)**

### అప్పలపాలై ఏడెకరాలు అమ్ముకున్న

కాంగ్రెస్ పాలనలో నాకు 7 ఎకరాలు ఉండే. ప్రతి యేడు కరెంట్ లేక చేతికి అందేటప్పటికీ ఎండిపోయేది. చేసిన కష్టం రాక పోగా అప్పుల



పాలై ఏడెకరాలు అమ్ముకున్న. తెలంగాణ వచ్చినంక ఇప్పుడు మూడెకరాలు నాటేసి సంతోషంగా ఉంటున్న. పొద్దుగాల, సాయంత్రం పొలం కాడికి పోయి కరెంటు పెట్టుకుని ప్రశాంతంగా ఉంటున్న. 3 గంటల కరెంటు ఇస్తే ఎనుకటి లెక్క అయితది. ఒక్క దొయ్య కూడా పారది. పెద్ద మోటర్లు పెట్టుకోవలంటుండు. లక్ష రూపాయలు వెట్టి రైతులు కొంటరా..? ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు ఏం తెలుసు? అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లడుతున్నరు. ఇప్పడు ఉన్న కేసీ ఆర్ సారు రైతుకు కావాల్సినంత నీళ్లు, కరెంటు ఇస్తుండు. రైతులు సంతోషంగా పనులు చేసుకుంటున్నరు. రైతుకు అండగా ఉన్న కేసీఆర్‌కు రైతులు అండగా ఉండాలే. కాంగ్రెస్ వస్తే కరెంట్ లేకపోతే రైతులు చేసు కోవడానికి పనులు లేక రోడ్లపై తిరుగుతూ ఇబ్బందుల పాలైతరు. అయినా కాంగ్రెసోల్లు వచ్చేది ఉందా..? సచ్చేది ఉందా..?

**- మామిడి నర్సయ్య, రైతు(ఇల్లంతకుంట)**

# మీ దరిద్రపు పాలన మాకద్దు

## నాడు ఎన్ని కష్టాలు పెట్టారో మేం మరిచిపోలే

- **యాభై ఏండ్లు పాలించి చేసింది గుండు సున్నా**
- **మూడు గంటలతో ఏం పంట పండించుకోమంటవ్**
- **మీరు వచ్చేది ఉందా..? సచ్చేది ఉందా..?**
- **తెలివి ఉన్నోడు ఎవడన్నా.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా..?**
- **ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెమ్మంటరు**
- **మీరు ఫ్రీగా ఇస్తరా..? కొనిస్తరా..?**
- **స్పష్టం చేస్తున్న రైతులోకం**



### 10హెచ్‌పీల మోటర్లు ఎవరూ పెడ్తరు..

అసలు 10హెచ్‌పీల మోటర్లు ఎవరూ పెడతరో నాకైతే తెలువది. కాంగ్రెసోల్లు చెప్పిన మాటలన్నీ ఉత్తయే. మేమైతే 5హెచ్‌పీల మోటర్ పెట్టి మా పొలాలల్లకు నీళ్లు పారించుకుంటున్నం. మాకు బోజార్లల్ల రెండుంబావు ఎకరాలు ఉంది. బోర్ల నీల్లు మంచిగున్నయి. కరెంటుగూడ మంచిగున్నది కాబట్టే మంచిగ పంట పండిచుకుంటున్నం సంతోషంగున్నం. కాంగ్రెసొళ్ల మాటలు నమ్మి వాళ్లకు మద్దతిస్తే నిండ మోసపోవుడే. మూడు గంటల కరెంటు అనవట్రి, రైతుబంధు దుబార అనవట్టిరి. ఇగ రైతులకు పంగనామం పెట్టెతందుకే లేనిపోనియి చెబుతున్నరు.

**- గడ్డమీద రాజు, రైతు (ఎల్లారెడ్డిపేట)**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 24(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ డేంజర్ పార్టీ. రైతులను గోసపెట్టే పార్టీ. ముందునుంచీ రైతులకు వ్యతిరేకి. యాభై ఏండ్లకుపైగా పాలించి ఏం చేసింది..?, గుండు సున్నా. కరెంట్ ఇయ్యక, నీళ్లు ఇయ్యక గోసపెట్టింది. పంటలు ఎండిపోతున్నా కనీసం పట్టించుకోలె. చచ్చిపోతున్నా సంబంధం లేన్నట్లే ఉన్నది. వేలాది మందిని పొట్టనబెట్టుకున్నది. తెలంగాణ వచ్చి కేసీఆర్ సీఎం అయ్యాక 24 గంటల కరెంట్ ఇస్తుంటే.. కండ్లుమండించుకుంటున్నది. ఇప్పుడిప్పుడే మేం మంచిగా బతుకుతున్నం. ఆ దరిద్రపు పార్టీ మాకెందుకు..? ఏదో వెలగబెడతాం అన్నట్టు.. ఆ పార్టీ పార్టీ నాయకులు వచ్చి మాకు మాయమాటలు చెబుతున్రు. వాళ్లను ఎవడైనా నమ్ముతడా..? ఉరికిచ్చు కుంట కొడుతరు. బీఆర్ఎస్ సర్కారు 24గంటల కరెంట్ ఇస్తాంటే.. వాళు మూడుగంటలు ఇస్తరట.. మతి ఉండే మాట్లాడుతున్నరా..? 24గంటలు ఉండంగ వాని కరెంట్ ఎవరికి కావాలి..? 10 హెచ్‌పీ మోటర్ అంటున్నరు. ఒకసారి అందరూ ఆలోచించాలి. అంత పెద్ద మోటర్ రైతులెవరైనా వాడుతరా..? మేం ఇంత వ్యతిరేకిస్తున్నా..? మేమేదో చేస్తామంటూ నమ్మించే ప్రయత్నం చేస్తున్రు. మమ్మల్ని ఆగం చేయాలని చూస్తున్రు. మళ్లీ మేం మోసపోం. మా బతుకుల్లో మట్టి పోసుకోం' అని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు రైతుల కోసం 24 గంటల కరెంట్, సాగునీరు, రైతు బంధు, రైతుబీమా ఇస్తున్నదని, అన్నదాతలు ఇప్పుడిప్పుడే సంతోషంగా బతుకున్నారని చెబుతున్నారు. కానీ, కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నదని, అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, మంచి పథకాలను రద్దు చేస్తామంటున్నదని మండిపడుతున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధిపొందాలన్న ఉద్దేశ్యంతో అబద్ధపు హామీలు, ఝూటా మాటలు చెబుతున్నదని విమర్శించారు. ఆ పార్టీని నమ్మేది లేదని, ఈ ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెబుతామంటున్నారు. రైతుకు అన్ని విధాలా అండగా నిలిచిన బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని చెబుతున్నారు.

### జనరేటర్ల కాలం వస్తది



కాంగ్రెస్ హయాంలో కరెంట్ సరిగా వచ్చేది కాదు. కండ్ల ముందు పంటలు ఎండిపోతే సూడలేక జనరేట్లు కిరాయికి తెచ్చి నడిపిచ్చేటోళ్లం. దీంతో వోల్టెజి సరిగా రాక మోటర్లు కాలిపోయి అరిగోస పడ్డ రోజులు ఉన్నాయి. సీఎం కేసీఆర్ వచ్చిన నాటి నుంచి అందిస్తున్న 24గంటల కరెంటుతో ఆ బాధలన్నీ పోయాయి. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి వారిని గెలిపిస్తే జనరేటర్ల కోసం, మోటర్ రిపేర్ల కోసం మెకానిక్‌ల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తది. బీఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా కరెంట్ ఇస్తున్నది కాబట్టే రెండు పంటలను సాగు చేస్తున్నం. గతంలో ఒక్క పంటకే కరెంటు దిక్కులేక బీడు బీములుగా ఉంచుకునేటోళ్లం. ఆ పార్టీ మళ్లీ అధికారంలో వస్తే రైతులంతా అప్పులబారిన పడుడే. మన నోట్లే మనమే మట్టి పోసుకునుడు అవుతది.

**- శాడ పెద్ద మల్లారెడ్డి, వన్‌పల్లి (వీర్నపల్లి)**

### 10హెచ్‌పీ మోటర్ల అంటునోళ్లకు ఓట్లతో బుద్ధిచెప్పాలె



10హెచ్‌పీ మోటర్ల గురించి మాట్లాడుతున్న కాంగ్రెసొళ్లకు ఈ ఎలక్షన్ల బుద్ధిచెప్పాలె. కేసీఆర్ జేయ్యవట్టి కరెంటు, నీళ్లు ఉన్నయి. రైతులు మంచి పంట పండించి నాలుగు రూపాలు వెనుకేసుంటున్నరు. ఇది ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు రైతులతో రాజకీయం చేస్తున్నరు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమని? మూడు గంటల కరెంటే ఇత్తమని? అడ్డగలుగో మాట్లాడితే ఊరుకోం. ఈ ఎలక్షన్ల ఓటు ద్వారా గుణపాఠం చెబుతం. కేసీఆర్ సారునే మళ్ల గెలిపించుకుంటం.

**- కూనవేని రాజమల్లు రైతు (బోయినపల్లి)**

### మూడు గంటలిత్తే మూలకూడ పారదు



నేను అరువై ఏండ్ల సంది ఎవుసం చేస్తున్న. ఎనకట పొద్దంత పనిఇడిసి పెట్టుకుని కరెంటు ఎప్పుడు వస్తదా అని ఎదురుచూసేది. అచ్చిన కరెంటు అద్దగంటకోసారి ట్రిప్పయ్యేది. గలుమ పారేవరకు మళ్ల పోయేది. తడిసిన మడి మల్ల తడిసేది. గిట్టా కాలం ఎల్లాదీసుకుంటూ వచ్చినం. కేసీఆర్ సీఎం అయినంక 24గంటల కరెంటు ఇత్తాండు. మాలాంటి రైతుల కష్టాలను తీర్చిండు. ఎప్పుడు అసరం ఉంటే అప్పుడే బావికాడికి పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. ఇంతకన్నా మాకు ఏమి అవసరం లేదు. మళ్లీ కేసీఆరే సీఎం కావాలి. కాంగ్రెస్ వస్తే మళ్లీ ఎనకటి కాలం వస్తది.

**- గసికంటి నర్సయ్య, రైతు, ధర్మారం (కోనరావుపేట)**

### గట్లయితే సాగు బంద్ అవుతది



గతంలో వ్యవసాయం చేయడానికి పడ్డ కష్టాలు అంతా ఇంతా కావు. ఐదారేళ్ల నుంచి బోరు పంపుల్లో బావుల్లో నీరు ఉండడంతో వ్యవసాయం బాగ సాగుతుంది. ఆ కాంగ్రెసోళ్లు మళ్లా మూడు గంటల కరంటు అంటున్రు. 10 హెచ్‌పీ మోటర్లు అంటుండ్రు. మూడు గంటల కరెంటుతోని పొలం పారుతదా. ఇగ గట్లయితే సాగు బంద్ అవుతది. మళ్లీ పాత రోజులే వస్తయి. ఇప్పుడు సీఎం సారు దయతో కరెంటు మంచిగా వస్తుంది. సార్‌తోనే కరంటు, నీళ్లు వస్తున్నయి. కరంటు, ఎరువులు, విత్తనాలకు ఇబ్బందులు లేవు. ధాన్యం కొనుగోళ్లలో కూడ రైతులకు ఇబ్బందులు లేవు.

**- ఎల్లవ్వ, మహిళా రైతు (ముస్తాబాద్)**